# మన పర్యావరణం

## జీవ, నిర్జీవ పర్యావరణాలు - ఆవరణ వ్యవస్థ

1. సౌర కుటుంబంలో జీవజాలం ఉన్న ఏకైక గ్రహం?

జ. భూమి

2. భూమి అసంఖ్యాక జీవులకు ఆవాసం, అందుకే భూమిని ఏమని పిలుస్తారు?

జ. జీవగ్రహం

3. భూమిపై ఉన్న మొక్కలు, జంతువులు భౌతిక అంశాలైన గాలి, నీరు, నేల, పరిసరాలన్నింటిని కలిపి ఏమంటారు?

జ. పర్యావరణం

4. పరిసరాల్లోని జీవ, నిర్జీవ అంశాలను కలిపి ఏమంటారు?

జ. పర్యావరణం

5. పర్యావరణాన్ని ప్రధానంగా ఎన్ని రకాలుగా విభజించారు?

జ. 2. సహజ పర్యావరణం,
మావన నిర్మిత పర్యావరణం లేదా సామాజిక సాంస్కృతిక పర్యావరణం

6. సహజ పర్యావరణాన్ని ఎన్ని రకాలుగా విభజించారు?

జ. 2 నిర్జీవ పర్యావరణం సహజ పర్యావరణం

7. భూమిపై ఉన్న సౌరశక్తి, గాలి, నీరు, నేల తదితర నిర్జీవ అంశాలన్నింటినీ కలిపి ఏమంటారు?

జ. నిర్జీవ పర్యావరణం

8. భూమిపై ఉన్న నేల భాగాన్ని ఏమంటారు?

జ. శిలావరణం

9. భూమిపై ఉన్న నీటి భాగాన్ని ఏమంటారు?

జ. జలావరణం

10. గాలిలోని వాయువుల భాగాన్ని ఏమంటారు?

జ. వాతావరణం

11. భూమిపై శక్తికి మూలాధారం?

జ. సూర్యుడు

12. భూమి నుంచి సూర్యుడు ఎంత దూరంలో ఉన్నాడు?

జ. 90,960,000 మైళ్ల

13. భూమిపై ప్రసరించే సౌరశక్తి ఒకేలా ఉండక పోవడానికి కారణం?

జ. భూమి గుండ్రంగా ఉండడం

14. ఆకు పచ్చని మొక్కలు ఏ శక్తి సహాయంతో ఆహారం తయారు చేసుకుంటాయి?

జ. సౌరశక్తి

15. శ్వాసక్రియలో జీవరాసులు ఏ వాయువును గ్రహించి, ఏవాయువును విడుదల చేస్తాయి?

జ. ఆక్సిజన్ గ్రహించి కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తాయి

16. మొక్కలు ఏ వాయువును ఉపయోగించి ఆహారం తయారు చేసుకుంటాయి?

జ. కార్బన్ డయాక్సైడ్

17. భూమి ఉపరితలంపై నీటి శాతం?

జ. 70

18. జీవుల శరీరాల్లో ఉండే నీటి శాతమెంత?

జ. 70–75 శాతం

19. ఆహార పదార్థాల ప్రసరణ, వ్యర్థాల విసర్జన, ప్రత్యుత్పత్తి, జీవి అభివృద్ధికి ఉపయోగపడే నిర్జీవ కారకం?

జ. నీరు

20. వాతావరణంలో నీరు ఏ రూపంలో ఉంటుంది?

జ. నీటి ఆవిరి

21. భూమి ఉపరితలంపై ఎంత శాతం నేల ఉంది?

జ. 30 శాతం

22. భూమి ఉపరితలంపై ఉన్న మొత్తని మట్టిని ఏమంటారు?

జ. మృత్తిక

SAKSHI

23. గాలి, నేల, నీటిపై నివసించే జీవులకు ఆధారం?

జ. నేల

24. మొక్కలు, జంతువులు, కంటికి కనిపించని సూక్ష్మజీవులు, శిలీంధ్రాలు తదితర జీవాంశాలన్నింటినీ కలిపి ఏమంటారు?

జ. జీవ పర్యావరణం

25. మొక్కలు సౌరశక్తిని ఉపయోగించి జంతువులకు ఆహారం తయారు చేస్తాయి. కాబట్టి వీటినేమంటారు?

జ. ఉత్పత్తి దారులు

26. తమకు కావాల్సిన ఆహారాన్ని స్వయంగా తయారు చేసుకునే వాటినేమంటారు?

జ. స్వయం పోషకాలు(మొక్కలు)

27. మొక్కలు తయారు చేసిన ఉత్పత్తులను ఆహారంగా తీసుకునే జంతువులను ఏమంటారు?

జ. వినియోగ దారులు

28. తీసుకునే ఆహారాన్ని బట్టి జంతువులు ఎన్ని రకాలు?

జ. 3. శాకాహారులు, మాంసాహారులు, సర్వాహారులు

29. కేవలం మొక్కలను మాత్రమే ఆహారంగా తీసుకునే జంతువులను ఏమంటారు?

జ. శాకాహారులు ఉదా: ఆవు, మేక, కుందేలు, జింక, ఏనుగు, చిలుక

30. ప్రథమ వినియోగదారులని వేటినంటారు?

జ. శాకాహారులు

31. మాంసాన్ని ఆహారంగా తీసుకునే జంతువుల్ని ఏమంటారు?

జ. మాంసాహారులు

32. శాకాహారులను తినే జంతువులను ఏమంటారు?

జ. ద్వితీయ వినియోగదారులు

33. మాంసాహార జంతువులను తినే వినియోగదారులను ఏమంటారు?

జ. తృతీయ వినియోగదారులు

34. శాకాహారాన్ని, మాంసాహారాన్ని తినే జంతువులను ఏమంటారు?

జ. సర్వ భక్షకాలు ఉదా: మానవులు, ఎలుగు బంట్లు, కాకులు, పిచ్చుకలు

35. నేలలో ఉండే కొన్ని సూక్ష్మజీవులు మృత వృక్ష, జంతు కళేబరాలను కుళ్లింపజేసి వాటి నుంచి భిన్న మూలకాలను విడుదల చేస్తాయి. అలాంటి జీవులను ఏమంటారు?

జ. విచ్ఛిన్న కారులు

36. విచ్ఛిన్న కారుల వల్ల విడుదలైన మూలకాలను తిరిగి ఎవరు ఉపయోగించుకుంటారు?

జ. మొక్కలు

37. మొక్కలు, జంతువుల మధ్య ఆహారం ద్వారా ఏర్పడే సంబంధాన్ని ఏమంటారు?

జ. ఆహారపు గొలుసు

38. ఆహారపు గొలుసులో శక్తి మార్పిడి ఎలా జరుగుతుంది?

జ. మొక్కలు → శాకాహారులు → మాంసాహారులు

ఉత్పత్తిదారులు → ప్రథమ వినియోగదారులు → ద్వితీయ వినియోగదారులు

ప్రథమస్థాయి → ద్వితీయ స్థాయి → తృతీయస్థాయి

39. జంతు సంబంధ విసర్జకాలు వేటి పెరుగుదలకు సాయపడతాయి?

జ. మొక్కల పెరుగుదలకు

40. ఆకు పచ్చని మొక్కలు కాంతిని ఉపయోగించి ఆహారాన్ని తయారు చేసే ప్రక్రియ?

జ. కిరణజన్య సంయోగక్రియ

41. చీకటిలో పెరిగే మొక్కలు సాధారణంగా పుష్పించక పోవడానికి కారణం?

జ. కాంతి లేకపోవడం

42. ఉష్ణోగ్రత ఎక్కువైతే పత్రాల ద్వారా నీటి నష్టాన్ని ఆపే ఎడారి మొక్కలు?

జ. బ్రహ్మ జెముడు, నాగజెముడు

43. ఉష్ణోగ్రత ఎక్కువైతే నీటిని చెమట రూపంలో నష్టపోకుండా ఉండేందుకు తక్కువ రోమాలు కలిగి ఉండే జంతువులు?

జ. ఎడారి జంతువులు ఉదా: ఒంటె

44. దట్టమైన ఉన్ని లేదా రోమాలు, చర్మం కింద కొవ్వు పొరను కలిగి ఉండి శరీరం నుంచి వేడి బయటకు పోకుండా కాపాడుకునే జంతువులు?

జ. శీతల ప్రాంత జంతువులు ఉదా: జడల బర్రె, ధ్రువపు ఎలుగుబంటి

45. మొక్కల పెరుగుదలకు అవసరమయ్యే ఉష్ణోగ్రత?

జ. 30–40 డిగ్రీల సెల్సియస్

46. విశ్వ ద్రావణి అని దేనిని అంటారు?

జ. నీరు

47. దేని మార్పు వల్ల నీటి సాంద్రత పెరుగుతూ, తగ్గుతూ ఉంటుంది?

జ. ఉష్ణోగ్రత

48. సామాజిక, సాంస్కృతిక పర్యావరణానికి సంబంధించిన అంశాలు?

జ. కుటుంబాలు, మానవ సంఘాలు, వివాహ వ్యవస్థ, మతాలు, ఆచార వ్యవహారాలు, చట్టాలు, పండుగలు, ప్రార్థనా మందిరాలు, వ్యవసాయ వాణిజ్య కేంద్రాలు, శిక్షణ సంస్థలు, వినోద కళా సంస్థలు, భవనాలు, వంతెనలు, రోడ్లు

49. మొక్కల పెరుగుదలకు ఉపయోగపడే సారవంతమైన మట్టి?

జ. హ్యూమస్

50. ఉష్ణోగ్రత ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతం?

జ. ఎడారులు

51. ఆహారపు గొలుసులు వేటితో మొదలవుతాయి?

జ. మొక్కలతో

52. భూమి మీద జీవరాసుల మనుగడకు ఆధారాన్నిచ్చే మండాలనేమంటారు?

జ. జీవావరణం

53. జీవరాశుల మనుగడకు ఆధారాన్నివ్వలేని ప్రాంతాన్ని ఏమంటారు?

జ. నిర్జీవావరణం

54. జీవావరణం సహజ ప్రమాణం?

జ. ఆవరణ వ్యవస్థ

55. ఆవరణ వ్యవస్థలోని నిర్జీవ అంశాలు?

జ. వాతావరణ, భౌతిక, రసాయనిక అంశాలు

56. ఆవరణ వ్యవస్థలోని వాతావరణ అంశాలు?

జ. వికిరణ శక్తి, సౌరశక్తి, ఉష్ణం, వర్షపాతం, హిమపాతం

57. ఆవరణ వ్యవస్థలోని భౌతిక అంశాలు?

జ. నేల రకము, పీడనం, కాంతి, భూమ్యాకర్షణ శక్తి

58. ఆవరణ వ్యవస్థలోని రసాయనిక అంశాలు?

జ. నేల, నీటి క్షారత, లవణీయత, లవణాల రకాలు, అకర్బన, కర్బన పోషక పదార్థాలు

59. ఆవరణ వ్యవస్థలోని సజీవ అంశాలు?

జ. బాక్టీరియా, శిలీంద్రాలు, శైవలాలు, నిమ్న ఉన్నత జాతి మొక్కలు, జంతువులు

60. ఆవరణ వ్యవస్థలో ఉత్పత్తిదారులు, ప్రథమ వినియోగదారులకు, ప్రథమ వినియోగదారులు, ద్వితీయ వినియోగదారులకు, ద్వితీయాలు తృతీయ వినియోగదారులకు ఆహారం అవ్వడాన్ని ఏమంటారు?

జ. ఆహారపు గొలుసు

61. ఓ జంతువుకు ఒకటి కంటే ఎక్కువ ఆహారపు గొలుసులతో సంబంధం ఉండడాన్నేమంటారు?

జ. ఆహారపు జాలకం

62. ఆహారపు గొలుసులో ప్రతిస్థాయి వద్ద అందుబాటులో ఉండే శక్తిని ఏమంటారు?

జ. పోషక స్థాయి

63. ఉత్పత్తి దారుల నుంచి, వినియోగదారులను చేరే కొద్ది ఆహారపు గొలుసులో పోషక స్థాయి ప్రతిస్థాయిలో ?

జ. తగ్గుతూ వస్తుంది

SAKSHI